# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 232 | వరంగల్ | గురువారం, 11 జూన్ 2026 | పేజీలు : 02


## సారధి యాప్ ఆవిష్కరించిన ధన్వంతి




**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు లకవత్ ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మైనారిటీ నాయకుల ముఖ్య సమావేశం నిర్వహించారు. సారధి యాప్ ఆవిష్కరణ చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపఅధ్యక్షులు ఉడుత రావన్న జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసే కార్యక్రమంలో పాల్గొని వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వేలేరు గమండలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు సద్దాం హుస్సేన్ సోదరుడి గృహప్రవేశ కార్యక్రమం వారి కుటుంబంలో నిర్వహించిన శుభకార్యాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సభ్యులు చిలువేరు అభి గౌడ్, పాల్గొన్నారు.



# విద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట

- కేజీబీవీలో అదనపు వసతుల పనులకు శంకుస్థాపన
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి అన్నారు. జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) పాఠశాలలో అదనపు వసతుల నిర్మాణ పనులకు పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి విద్యార్థినుల విద్యాభివృద్ధి మెరుగైన సౌకర్యాల కల్పన లక్ష్యంగా చేపట్టిన ఈ పనులను అధికారులతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలో అదనపు వసతుల కోసం రూ.38.10 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. విద్యార్థినులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు.పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు, తరగతి గదులు, వసతి సౌకర్యాలు మరియు ఇతర అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థినులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలంటే ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపడాలని పేర్కొన్నారు.ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి కట్టుబడి ఉందని, విద్యార్థుల భవిష్యత్తు కోసం అవసరమైన ప్రతి సౌకర్యాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి నవీన, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు వీరమనేని యాకాంతరావు, గడ్డం సోమయ్య, పులి గణేష్ గౌడ్, ఎండి. మదార్, పెనుగొండ రమేష్, కమ్మగాని నాగన్న గౌడ్, పోగు శ్రీనివాస్, గాదపాక భాస్కర్, ఎండి. అబ్బాస్ అలీ, విద్యా శాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ప్రజల భద్రత కోసమే ట్రాఫిక్ రూల్స్

### ప్రజల భాగస్వామ్యం తో ప్రమాదల నియంత్రణ
### రాష్ట్ర ఆపరేషన్ డిజిపి అనిల్ కుమార్




పాలకుర్తి వాణి, జనగామ : భాగస్వామ్యం, సహకారంతో రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చని రాష్ట్ర ఆపరేషన్స్ డిజిపి అనిల్ కుమార్ స్పష్టం చేశారు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన అరైవ్.. అలైవ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. దేశ వ్యాప్తంగా గతంలో యేటా 1.73 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని, దీని కారణంగా దేశ జీడీపీ 3 శాతం నష్టం జరుగుతోందని చెప్పారు. మన తెలంగాణ రాష్ట్రంలో గత ఏడాది ఏడు వేలకు పై ప్రజలు రోడ్డు ప్రమాదాల్లో మరణించారని, ఫలితంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. ఎన్ని ప్రమాదాలు జరిగినా ప్రజల్లో నేటికీ తగిన మార్పు రావడంలేదని అన్నారు. విదేశాల్లో ట్రాఫిక్ రూల్స్ అతి కఠినంగా ఉంటాయని, ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే వేళల్లో జరిమాలను విధిస్తారని చెప్పారు. కానీ, మన దేశంలో మాత్రం ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే నామ మాత్రం జరిమానాలు ఉండడం వల్ల వాహనదారులకు భయం లేకుండా పోతుందని అన్నారు. రోడ్డు ప్రమాదాలకు ఇది కూడా ఒక కారణమని చెప్పారు. ట్రాఫిక్ రూల్స్ ప్రజల భద్రత కోసమేనని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనాలు పాటిస్తే అనేక రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు అని చెప్పారు. అరైవ్.. అలైవ్ ముఖ్య ఉద్దేశం వాహన దారుడు స్వీయ రక్ష పాటిస్తూ క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకోవడమేనని అన్నారు. గత ఆరు నెలలుగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా వరంగల్ కమిషనరేట్ పరిధిలో 15 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గు ముఖం పట్టాయని, ప్రతి ఒక్కరు తమ వంతు భాద్యత భావిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యం,సహకారం ఉంటేనే రోడ్డు ప్రమాదలను నివారించగలమని అయన తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో, అలాగే దేశంలో ఏడాదిలో తొమ్మిది వందల హత్యలు జరుగుచుండగా, రోడ్డు ప్రమాదాల్లో మాత్రం ప్రతి యేటా సుమారు ఎనమిది వేల మందికి పైగా మరణిస్తున్నారని అన్నారు. ఇది ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన విషయమని, వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనం నడపటం ద్వారా ఈ సమస్య పరిష్కరించుకోగలమని చెప్పారు. అనంతరం డీజీపీ చేతుల మీదుగా డ్రైవింగ్ ప్రతిభ కనబరిచిన పోలీస్, ఆర్టీసీ డ్రైవర్లకు ప్రశంస పత్రాలను అందజేయగా,అలాగే యువతకు హెల్మెట్లు,ఆటో డ్రైవర్లకు కంటి అద్దాలను అందజేశారు. చివరగా ట్రాఫిక్ నిబందనలు పాటించాలని సూచిస్తూ హాజరైన వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జనగామ డిసిపిలు రాజమహేంద్ర నాయక్,డిసిపీ అంకిత్ కుమార్,ధార కవిత,అదనపు డిసిపి ప్రభాకర్ రావు,ఏసీపీలు భీమ్ శర్మ,అంబటి నర్సయ్య,సత్యనారాయణ,పలువురు సిఐలు,వెస్ట్ జోన్,ట్రాఫిక్ కు ఇన్స్ స్పెక్టర్లు, జిల్లాలోని ఎస్.ఐలు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇక నో ఫ్రెండ్లీ పోలీస్..!

### ప్రజలను గౌరవిస్తాం : డిజిపి సివి ఆనంద్



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** ఇకపై ఫ్రెండ్లీ పోలీసు వ్యవస్థకు స్వస్తి పలుకుతున్నట్లు రాష్ట్ర డిజిపి సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. అయితే ప్రజలను గౌరవిస్తాము కానీ,రౌడీలు, గుండాలను మాత్రం సహించబోమని డీజీపీ తెలిపారు. తెలంగాణలో మావోయిజం అంతమైందని, ఇందుకోసం పనిచేసిన గ్రేహౌండ్స్ విభాగాన్ని తీసివేస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం పనిచేసిన 1700 మంది గ్రేహౌండ్స్ సిబ్బందిని కొత్త విభాగాలకు బదిలీ చేస్తున్నామని తెలిపారు. గంజాయి,డ్రగ్స్ నివారణకు కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సైబర్ క్రైమ్ తమకు పెద్ద సవాల్‌గా మారిందని ఆయన పేర్కొన్నారు. ఆదిలాబాద్ పోలీసులు అద్భుతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు.



## పెద్దూరి కుటుంబ సభ్యులను పరామర్శించిన తిరుపతిరెడ్డి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని పెద్దూరి అశోక్ నానమ్మ పెద్దూరు యాదమ్మ మరణించిన విషయం తెలుసుకొని తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి, వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట తొర్రూరు మాజీ వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి,పాలకుర్తి కాంగ్రెస్ మండల పార్టీ కార్యదర్శి బైరు భార్గవ్, మేజర్ గ్రామపంచాయతీ ఆరో వార్డు సభ్యులు కామారపు సునీల్, పెద్దూరు సోమన్న, పెద్దూరు అశోక్, శోభన్ బాబు ఉన్నారు.

పాలకుర్తి వాణి | 2

epaper.palakurthivani.com

మన పల్లె.. మన ముచ్చట్లు | గురువారం, 11 జూన్ 2026



# కుంటలను, కట్టలను పరిశీలన

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** సహజ వనరులు మానవ మనుగడలో ప్రత్యేక పాత్ర పోషిస్తాయని భూగర్భజలాల నిల్వల కోసం వందల సంవత్సరాల క్రితమే గొలుసు కట్టు చెరువులను, కుంటలు నిర్మించడం జరిగిందని ప్రభుత్వ భూముల పరిరక్షణ సమితి అధ్యక్షుడు దుంపల సంపత్ అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలో నెలకొన్న కుంటలను, కాలువలను పరిరక్షణ సమితి అధ్యక్షుడు దుబ్బుల సంపత్ ఆధ్వర్యంలో పరిశీలించారు. అధికారుల నిర్వహణ లోపం వలన వాటి మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందని అన్నారు. నేడు వాటి హద్దులను చెరిపివేసే ప్రయత్నం జరుగుతుందని వాటిని కాపాడుకునే బాధ్యత ప్రతీ ఒక్కరి పైన ఉందని తెలిపారు. కుంటాలలో నీటి నిల్వల వలన భూగర్భ జలాల నీటి సాంద్రత పెరిగి బోర్లు, బావిలో నీరు పెరిగి పంట పొలాలకు సాగునీరు పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్క రైతులు, ప్రజలు, సామాజిక కార్యకర్తలు కుంటలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కుంట కట్టాలను, మత్తడి, తూము ధ్వంసం చేసిన ప్రాంతలను గుర్తుంచి.. ఎవరైనా కుంటలలో పనిచేసే యాత్రల (jcb) పై సమాచారం అందిస్తే తగిన నగదు బహుమతి ఇస్తామని అన్నారు. కుంట నిర్మాణాలను ధ్వంసం చేసిన వారి సమాచారం రెవిన్యూ, పోలీస్ అధికారుల దృష్టికి తీసుకుపోతామని అన్నారు. ఈ కార్యక్రమం లో సమితి కార్యదర్శి జీడీ సమ్మయ్య, ముదిరాజ్ సంఘము రాష్ట్ర నాయకులు దాసరి మధు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీది సుపరిపాలన

**శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బీజేపీ శ్రేణులు పూజలు**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** భారతదేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ, ప్రపంచ దేశాల ముందు అగ్రగామిగా నిలిపిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 సంవత్సరాల సుపరిపాలన పూర్తయిన సందర్భంగా జనగామ జిల్లా పాలకుర్తి లోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షుడు మారం రవికుమార్, పార్టీ నాయకులు కలిసి స్వామివారికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు జరిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అఖండ భారతదేశ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ మరిన్ని ఏండ్ల పాటు దేశానికి సేవలందించేలని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీకి ఆయురారోగ్యాలను ప్రసాదించాలని లక్ష్మీనరసింహస్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. గడిచిన 12 ఏండ్లలో పేదల సంక్షేమం, అంతర్జాతీయంగా దేశ గౌరవాన్ని పెంచడం, మౌలిక వసతుల కల్పనలో మోడీ పాలన ఒక సువర్ణ అధ్యాయమని కొనియాడారు. ఆయన బలమైన నాయకత్వంలో దేశం మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కదుదుల నిరంజన్, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజ్, ఉపసర్పంచ్ ఈర్ల రాజు, సీనియర్ నాయకులు మచ్చ సునీల్, వేమునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# మెరుగైన విద్య అందించటమే లక్ష్యం

- కేజీబీవీ పాఠశాలలో అదనపు వసతుల పనులకు శంకుస్థాపన
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** విద్యార్థులకు మెరుగైన విద్య అందించడం కోసం పాఠశాలల్లో మౌలిక వసతులు, సౌకర్యాలు, సదుపాయాలు కలిగించడమే లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశేషుని రెడ్డి అన్నారు. జనగాం జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) పాఠశాలలో విద్యార్థినుల కోసం చేపట్టనున్న అదనపు వసతుల నిర్మాణ పనులకు పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి శంకుస్థాపన చేశారు. విద్యార్థినుల విద్యాభివృద్ధి, మెరుగైన వసతి మరియు సౌకర్యాల కల్పన లక్ష్యంగా చేపట్టిన ఈ అభివృద్ధి పనులను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలో అదనపు వసతుల కోసం రూ.41.50 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల బాలికలకు కూడా నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు, అదనపు తరగతి గదులు, వసతి గదులు, తాగునీటి, పారిశుధ్య సౌకర్యాలు వంటి అన్ని అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపడితే గ్రామీణ ప్రాంతాల విద్యార్థినులు ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా అవసరమైన ప్రతి సౌకర్యాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# వల్మీడీ ఆలయానికి అన్నప్రసాద పాత్రలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి మండలం వల్మీడీ గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి హనుమకొండ కు చెందిన సిరివోలు వెంకటేశ్వరరావు,హైమావతి దంపతులు కుటుంబ సభ్యులు కలిసి అన్నప్రసాదానికీ సంబంధించిన వంట పాత్రలు అందజేశారు. రు.70 వేల విలువగల వంట పాత్రలను ఆలయానికి అందజేశారు ఈ కార్యక్రమంలో సందీప్, సింధూర, అగస్త్య,అద్వైత్, ఈవో లక్ష్మీ ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ ఓం ప్రకాష్, ఆలయ అర్చకుడు సుందరాచార్యులు, సర్పంచ్ నీరటి లక్ష్మీ చంద్రయ్య, సిబ్బంది మోకాటి కుమార్, భారత సోమల్లు, నాగమల్ల సోమన్న,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

**జస్టిస్ బాలకృష్ణన్ కమిషన్‌కు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి**



**పాలకుర్తి వాణి, న్యూఢిల్లీ :** దళిత క్రైస్తవులకు షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) హోదా కల్పించేలా రాజ్యాంగంలోని కాన్స్టిట్యూషన్ (షెడ్యూల్డ్ కాస్ట్స్) ఆర్డర్, 1950లోని పేరా-3ను తొలగించాలని కోరుతూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ కమిషన్ చైర్‌పర్సన్‌ను ఢిల్లీలోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సమగ్ర వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ క్రైస్తవ మతాన్ని స్వీకరించినప్పటికీ షెడ్యూల్డ్ కులాల మూలాలు కలిగిన దళిత క్రైస్తవులు ఇప్పటికీ సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన వివక్షను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మత మార్పిడి జరిగినంత మాత్రాన కుల ఆధారిత వివక్ష, సామాజిక వెనుకబాటుతనం తొలగిపోలేదని, అందువల్ల కేవలం మతాన్ని ఆధారంగా చేసుకుని ఎస్సీ హోదాను నిరాకరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని వివరించారు.రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15, 16 మరియు 46లో పొందుపరిచిన సమానత్వం, సామాజిక న్యాయం, బలహీన వర్గాల సంక్షేమ లక్ష్యాలకు అనుగుణంగా దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హోదా కల్పించాలని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కోరారు. గతంలో సిక్కులు, బౌద్ధులకు షెడ్యూల్డ్ కులాల గుర్తింపును విస్తరించిన నేపథ్యంలో, అదే సూత్రాన్ని దళిత క్రైస్తవుల విషయంలో కూడా అమలు చేయాల్సిన అవసరం ఉందని సూచించారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341